రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

తుమ్మెన్‌పేటలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, ఆగస్టు 28 : గ్రామాల్లో బీటీ రోడ్ల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మెన్‌పేట నుంచి తెల్కపల్లి మండలం లక్నారం గ్రామానికి 5కీమీ దూరం గల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.67కోట్లు మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీలు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ జలంధర్‌రెడ్డి, ఏ ఈ సందీప్ రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, కాశన్నయాదవ్, అరుణ, సుధాకర్‌గౌడ్, శ్రీపతిరావు, తిరుపతిరావు, సురేశ్, అనిల్‌గౌడ్, శ్రావణ్, మక్సుద్, పాపాయ్య, ఆశో క్, పద్మ, పంబ రాధాకృష్ణ, శివగౌడ్, శ్రీను, రాంప్రసాద్‌గౌడ్, యాదగిరిరావు, వెంకట య్య, రమేశ్, ఠాగూర్, సైదులు, మశన్న, ఎంపీడీవో రాఘవులు, తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీవో నర్సిరెడ్డి పాల్గొన్నారు.

హెల్ప్‌డెస్క్ ప్రారంభం

హెల్ప్ డెస్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, ఆగస్టు 28 : కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం చేసుకున్న దరఖాస్తులను క్లియర్ చేసేందుకు వీలుగా ప్రభుత్వం హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

పెంట్లవెల్లి, ఆగస్టు 28 : మండలంలోని జటప్రోల్ గ్రామానికి చెందిన నలుగురికి బుధవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బీమ్‌రెడ్డి పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో దవాఖానల్లో చికిత్స పొందుతున్న జటప్రోల్‌కు చెందిన సురేశ్‌కు రూ.47,500లు, గోపాల్‌కు రూ.6,500లు, దౌలాబీ రూ.8 వేలు, లక్ష్మి రూ.13వేలు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, బొజ్జన్న, కృష్ణయ్య, పెద్ద శ్రీను, గోపాల్, జమ్ములు, సురేశ్ ఉన్నారు.

శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం పునః ప్రారంభం

అమ్రాబాద్, ఆగస్టు 28 : మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల ఇన్‌చార్జి తాసీల్దార్ రావుఫ్ రిబ్బన్ కట్ చేసి బుధవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవలను అమ్రాబాద్‌తో సహా అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో ఆధార్ నిర్వాహకుడు ఆంజనేయులు, గ్రామస్తులు సర్దార్, సంతోష్‌నాయక్, లడ్డూయాదవ్, నరహరి, ఖైరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

- బ్యానర్లు కట్టి ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హాజీపూర్ వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బ్యానర్

అచ్చంపేటరూరల్, ఆగస్టు 28 : మండలంలోని ప్రధాన రహదారుల్లో జరిగే రోడ్డు ప్రమాదాలపై పోలీసులు ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. 'డేంజర్ జోన్ ప్రమాదాలు జరుగు స్థలం నిదానముగా వెళ్లుము' అని రహదారులపై ప్రమాదాలు జరుగే ప్రాంతాల్లో పోలీసులు బ్యానర్లు కట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్–శ్రీశైలం ప్రధాన రహదారి అచ్చంపేట పట్టణం నడింపల్లి వై జంక్షన్‌లో పోలీసులు బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా హాజీపూర్ కాటన్ మిల్ సమీపంలోని హైదరాబాద్ –శ్రీశైలం ప్రధాన రహదారి 675 జాతీయ రహదారి హజాపూర్ చౌరస్తాలో బ్యానర్‌ను ఏర్పాటు స్థానిక ఎస్సై, సీఐలు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంతో పలువురు అభినందిస్తున్నారు.

నియమ నిబంధనలను పాటించాలి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 28 : అచ్చంపేట పరిధిలోని మండలాల వాహనదారులు ప్రయాణం చేసే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అచ్చంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. అన్ని రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ కాగితాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ కనిపించే ముందు, వెనుక రెండు వైపులా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. వాహనదారులు రాత్రి సమయాల్లో కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు పెట్టి నడపాలని, ప్రతిఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సీఐ రవీందర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MOHAMMED JAHANGIR, R/o H.No.5-7-30/28, Old Palamoor Mahabubnagar Town & Dist., MY old name is MOHAMMED JAHAAGEER. I have changed my name as MOHAMMED JAHANGIR.

CHANGE OF NAME
I, VAVILLA YADESHWAR REDDY, R/o H.No.14-3-81/2/A/1, Balaji Nagar, Near JPNES Collage, Mahabubnagar Town & Dist., MY old name is VAVELLA YADEHWAR REDDY. I have Changed my name as VAVILLA YADESHWAR REDDY.

FARM PLOTS SALE
★ బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మహిళాశక్తితో ఆర్థిక స్వావలంబన

- కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 : మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి చిన్న ఓబులేసుతో కలిసి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, సీడీపీవోలు, ఎంపీఎంలతో 'మహిళాశక్తి పథకం'పై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్ విభాగంలో అనుభవం ఉన్న మహిళలను పారిశ్రామిక రంగంలో రాణించేలా శిక్షణ అందించడంతోపాటు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేస్తుందన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేస్తూ జిల్లాలో ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందిస్తూ, క్యాంటిన్ రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. 14రకాల రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా మహిళల ఎంపికతోపాటు వారికి తోడ్పాటు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఒకే రకమైన యూనిట్లు కాకుండా మార్కెట్ డిమాండ్, తమ నైపుణ్య అభిరుచికి అనుగుణంగా యూనిట్లను ఎంచుకొని పూర్తి శక్తిసామర్థ్యాలతో నిర్వహించి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. సమావేశంలో ఎల్‌డీఎం శ్రీనివాస్‌రావు, డీఆర్‌డీఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ దవాఖానలో 24గంటల వైద్యం జరగాలని సూచించారు. రోగులకు టెస్టులు త్వరగా చేసి ఫలితాలను అందించాలన్నారు. సరిపడా మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలని, సమాచారం పక్కాగా రికార్డు చేయాలన్నారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు చేయాలని సూచించారు. సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 : ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఐకేపీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26వేల కనీస వేతనం ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 18నెలలు గడిచినా వాటి ఊసే లేదన్నారు. రూ.10లక్షల సాధారణ ఆరోగ్య బీమా కల్పించి గుర్తింపు కార్డులు ప్రభుత్వం నుంచి ఇవ్వాలని కోరారు. గ్రామ సంఘం నుంచి రూ.3వేలు ఇప్పించాలని, జీవో 58ని రద్దు చేయాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీవోఏలకు వేతనాలు చెల్లించాలన్నారు. వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సుమలత, సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు, ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం నాయకులు సుమతి, దేవయ్య, మల్లేశ్, రామస్వామి, జంగయ్య, వెంకటస్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

కవితక్కకు బెయిల్ మంజూరుపై హర్షం

తిమ్మాజిపేటలో మిఠాయిలు పంచుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, ఆగస్టు 28 : బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంపై బీఆర్‌ఎస్ నాయకులు గురువారం సంబురాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కడిగిన ముత్యంలా కవిత బయటకు వచ్చారన్నారు. రాజకీయ కుట్రతో కవితను లిక్కర్ కేసులో అరెస్ట్ చేసినా, సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో న్యాయం గెలిచిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, అయుబ్‌ఖాన్, సలావుద్దీన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, ఆగస్టు 28 : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హర్షం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా, రాజకీయంగా కక్షసాధించేందుకే కవితను జైలు పాలు చేశారని మండిపడ్డారు. చివరకు న్యాయం, ధర్మం మాత్రమే విజయం సాధిస్తాయని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.

వంగూరులో..

వంగూరు, ఆగస్టు 28 : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంపై కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు బుధవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ ఉద్దేశ్యపూర్వకంగా కవితను జైలుకు పంపించిందని పేర్కొన్నారు. కుట్రదారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా సుప్రీం కోర్టు ఈడీ, సీబీఐకి అక్షింతలు వేసి కవితకు బెయిల్ మంజూరు చేయడం చూస్తే వారు ఎంతవరకు ప్రభావితం చేశారో అర్థమవుతుందని, ఇప్పటికైనా న్యాయం గెలిచిందని వారు పేర్కొన్నారు.

ఎంపీసీ విద్యార్థులకు స్పాట్ కౌన్సెలింగ్

వెల్దండ, ఆగస్టు 28 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎంపీసీ విద్యార్థుల స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం తెలిపారు. బుధవారం ఆమె పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలలో 2024–25 సంవత్సరానికి గానూ ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న ఐదు సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు వచ్చే విద్యార్థులు టీసీ, కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, పాస్ ఫొటో సైజ్ ఫొటోలు తీసుకురావాలని సూచించారు.

కేజీబీవీ వంట మనిషి ఖాళీల భర్తీకి చర్యలు

అచ్చంపేటటౌన్, ఆగస్టు 28 : మండలంలోని కేజీబీవీలో రెండు వంట పని మనిషి ఖాళీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శంకర్ నాయక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన వంట మనిషి, సహాయ వంట మనిషి పనిచేసేందుకు పదో తరగతి, సహాయకురాలు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 3వ తేదీలోగా ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని ఆయన సూచించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కల్వకుర్తి, ఆగస్టు 28 : కల్వకుర్తి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన వెంకట నారాయణ కుటుంబానికి బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. వెంకటనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆర్థిక సహాయాన్ని అందించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. కాగా ఆయన సూచనతో ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ జంగయ్య, బీఆర్‌ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, నాయకులు రమేశ్, నరేశ్, ఆంజనేయులు ఉన్నారు.

కోడేరులో..

కోడేరు, ఆగస్టు 28 : మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన జోగు చిన్నస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరపాగ కిరణ్‌కుమార్, ఆర్మీ జవాన్ ఆంజనేయులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల నగదును అందజేశారు. ఆర్థిక సాయం చేసినందుకు బాధిత కుటుంబీకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆముదం పంట ప్రథమశ్రేణి క్షేత్రాల పరిశీలన

అమ్రాబాద్, ఆగస్టు 28 : మండలంలోని మన్ననూర్, వటవర్లపల్లి గ్రామాల్లో ఆముదం పంట ప్రథమ శ్రేణి క్షేత్రాలను, పీసీహెచ్ 596 మొదటి సంవత్సరం చిరు సంచులను ప్రాంతీయ వ్యవసాయపరిశోధన సంస్థ పాలెం శాస్త్రవేత్తలు డాక్టర్స్ నళిని, సదయ్య, ఈశ్వర్‌రెడ్డి, దివ్య బుధవారం పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న ఆముదం పంటలో చేపట్టిన సస్యరక్షణ చర్యల గురించి వారు రైతులకు వివరించారు.

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీశైలం

బిజినేపల్లి, ఆగస్టు 28 : మండలంలోని బోయాపూర్‌కు చెందిన దాసర్ల శ్రీశైలంను తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడిగా బుధవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పిడమర్తి రవి ప్రకటించారు.

తారతమ్యం లేకుండా కేసులు పరిష్కరించాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ రఘునాథ్

బిజినేపల్లి, ఆగస్టు 28 : కేసుల విషయంలో ఎలాంటి తారతమ్యం లేకుండా వ్యవహరించాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఏడాది తనిఖీల్లో భాగంగా బుధవారం బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలు తరచూ జరిగే ప్రాంతాల్లో సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కేసుల విషయంలో క్షుణ్ణంగా పరిశీలించి వ్యవహరించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రతి నెలలో జరిగే కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

నేడు బెల్లయ్య నాయక్ రాక

కొల్లాపూర్, ఆగస్టు 28 : రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్ బెల్లయ్య నాయక్ గురువారం కొల్లాపూర్ మండలంలోని అమరగిరి చెంచుగూడెంను సందర్శిస్తున్నట్లు అమరగిరి మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. చెంచుల కోసం ఏర్పాటు చేసిన చేపల క్యాంప్‌ను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.

నిధులు మంజూరు

కొల్లాపూర్, ఆగస్టు 28 : కొల్లాపూర్ మండలం సింగోటంలో పీహెచ్‌సీ నిర్మాణానికి 15వ ఫైనాన్స్ నుంచి రూ.1.43 కోట్లు మంజూరైనట్లు సింగోటం మాజీ సర్పంచ్ ఇమ్మిడిశెట్టి వెంకటస్వామి తెలిపారు. బుధవారం సింగోటంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగోటంలో పిహెచ్‌సీ ఆధునికరణ మూలంగా సింగోటంతో పాటు, సమీప గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. పీహెచ్‌సీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

చెరువులను నింపండి

ఉప్పునుంతల, ఆగస్టు 28 : మండలంలోని వివిధ గ్రామాలకు కేఎల్‌ఐ కాల్వల ద్వారా కనెక్టివిటీ ఉన్న చెరువులను ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకొని చెరువులను నింపాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు బుధవారం ప్రకటనలో కోరారు. చెరువులే రైతుల జీవనాధారమని బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోని చెరువును కేఎల్‌ఐ నీళ్లతో నింపడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులను పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేఎల్‌ఐ కాల్వల ద్వారా చెరువులను నింపాలని డిమాండ్ చేశారు.

సీసీ కెమెరాలపై అవగాహన

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 28: మండలంలోని అన్ని గ్రామాల్లో గీత కార్మిక సంఘాల ప్రతినిధులకు కల్లు దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పించారు. కల్లు దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా, దొంగతనాలు చోటు చేసుకున్నా సమాచారం తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘాల నాయకులు సాయికుమార్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, భరత్‌గౌడ్, అశోక్‌గౌడ్, పరశురాంగౌడ్, వెంకటయ్యగౌడ్, శివశంకర్‌గౌడ్, ఉదయ్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 28 : మండలంలోని గంట్రావుపల్లిలో జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మారుమూల గ్రామాల రైతు కుటుంబాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ఉపకార వేతనంగా ఒక్కొక్కరికీ రూ.2500 చొప్పున జైహనుమాన్ ట్రేడ్స్ యజమాని రాఘవేందర్ బయో స్టాండ్ కంపెనీ ఉద్యోగులు అందజేశారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కంపెనీ తరపున 11 సంవత్సరాలపాటు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి సాయితేజ, హెచ్‌ఎం భాస్కర్‌రావు, మాజీ సర్పంచ్ చిన్నయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

480 కిలోల బెల్లం పట్టివేత

- ముగ్గురిపై కేసు నమోదు

నల్లబెల్లం బస్తాలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

కల్వకుర్తి, ఆగస్టు 28 : కల్వకుర్తి ఎక్సైజ్, డీటీఎఫ్ నాగర్‌కర్నూల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వెల్దండ మండలం నగరగడ్డతండా, దుబ్బతండా, పోచమ్మగడ్డ తండాల్లో సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 600లీటర్ల బెలం పానకం ధ్వంసం చేసి 4 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేశారు. ఎల్లికల్ తండాలో నల్లబెల్లం నిల్వ ఉంచిన స్థావరంపై దాడులు చేశారు. దాడుల్లో 16 బస్తాల్లో ఉన్న 480 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పటిక, 4 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. దాడుల్లో కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి, సిబ్బంది రఘు, మాధవి, మహేశ్, పరశురాం, నార్యా, తిరుపతిరెడ్డి ఉన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

అమ్రాబాద్, ఆగస్టు 28 : రుణమాఫీ, రెన్యువల్ విషయాల్లో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఎస్బీఐ ఎదుట రైతుల కోసం ధర్నా నిర్వహించి మేనేజర్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందన్నారు. బ్యాంకుల్లో ఎంత మంది రైతులకు రుణమాఫీ అయ్యిందో ప్రతి రోజూ ఎంత మందికి రెన్యువల్ చేస్తారో వారి లిస్టును బ్యాంక్ ఎదుట ఏర్పాటు చేయాలని, మండలంలో ఉన్న రైతులు వారి రెన్యువల్ ఉన్న రోజే ఇక్కడికి వస్తారని తెలిపారు. ప్రభుత్వానికి బ్యాంకు అధికారుల మధ్యన రైతులను బలి చేయకూడదని సత్వరమే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రాజు, చంద్రగౌడ్, రైతులు వెంకటయ్య, అజయ్, శివ, సతీశ్, పాల్గొన్నారు.

గ్రామ సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

లింగాల, ఆగస్టు 28 : గ్రామ సంఘాల బలోపేతానికి వీబీకేలు కృషి చేయాలని ఐకేపీ డీఎంజీ రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమఖ్య కార్యాలయంలో 2023–24 సంవత్సరానికి గానూ వీబీకేలు తయారు చేసిన రుణాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ శంకర్‌లాల్, వీబీకేలు యశోద, శ్రీను, రవి పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 28 : అర్హులైన రైతులందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్. మల్లేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని హాజీపూర్‌లో రైతులతో సమావేశం నిర్వహించి వారి రుణమాఫీ స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణామాఫీ పూర్తిగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైదన్నారు. ఈనెల 29వ తేదీన అచ్చంపేట మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనునమని, మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలనారాయణ, శివశంకర్, ఇద్దయ్య, రమేశ్ పాల్గొన్నారు.

చల్లంగా చూడమ్మ పోచమ్మ తల్లి

- ఆయా గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ

ఉప్పునుంతల : సదగోడులో బోనాలతో మహిళలు

చారకొండ, ఆగస్టు 28 : మండల కేంద్రంతో బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయం వద్ద వెళ్లి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. చారకొండలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బోనాల వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు వెంకటయ్యగౌడ్, శంకర్‌గౌడ్, గణేశ్‌గౌడ్, శ్రీనుగౌడ్, వెంకట్‌రెడ్డి, శివగౌడ్ పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, ఆగస్టు 28 : మండలంలోని కొట్ర గ్రామంలో ప్రజలు బుధవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు బోనాలను నెత్తిపై పెట్టుకొని గ్రామంలో ఆటా, పాటలతో ఊరేగింపుగా పోచమ్మ, ఈదమ్మ ఆలయాల వద్దకు చేరుకొని అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 28 : కల్వకుర్తి మండలం తర్నికల్, మార్చాల గ్రామాల్లో బుధవారం పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను పసుపుకుంకుమ వేపాకులతో అలంకరించి నైవేద్యంతో గ్రామంలో వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాన్ని సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, ఆగస్టు 28 : మండల కేంద్రంతోపాటు మండలంలోని సదగోడు గ్రామాల్లో బుధవారం గ్రామస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని డప్పు చప్పులతో గ్రామంలోని ప్రధానవీధుల గుండా ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని బోనాలను అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.